WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguiyothidaily.in

PRGI NO TGTEL/25/A2223

TJ99 NEWS అనుక్షణం జనం కోసం

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 103 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | ఆదివారం 23 ఆగస్టు 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## న్యాయసేతు అనేది ఒక వారధి

- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- వేగవంతమైన ఆర్థిక పురోగతికి పటిష్ఠమైన న్యాయ వ్యవస్థలే వెన్నెముక
- ఢిల్లీలో జరిగిన 11వ బ్రిక్స్ ప్లస్ లీగల్ ఫోరంలో పాల్గొన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- అక్కడ న్యాయనామిక్స్, న్యాయ సేతు అనే పదాలను పరిచయం చేసిన ప్రధాన న్యాయమూర్తి



## విమాన ప్రయాణికులకు బిగ్ రిలీఫ్

- ఇకపై 'ఈ-బోర్డింగ్ పాస్' ఉంటే చాలు!
- ఎయిర్‌పోర్టుల వద్ద బోర్డింగ్ పాస్‌పై కేంద్రం కీలక నిర్ణయం
- అంతర్జాతీయ విమాన ప్రయాణికులు ఇకపై ఫిజికల్ బోర్డింగ్ పాస్‌ను తీసుకురావాల్సిన అవసరం లేదని వెల్లడి





## వందేమాతరంపై దేశవ్యాప్తంగా కార్యక్రమాలు

- కాంగ్రెస్ నిర్ణయాన్ని ఖండిస్తూ బీజేపీ తీర్మానం
- జాతీయ గేయం చరిత్ర, వారసత్వంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తామని పార్టీ వెల్లడి
- వందేమాతరం రెండు చరణాలే పాడుతామంటూ కాంగ్రెస్ చేసిన ప్రకటనను ఖండిస్తూ మరో తీర్మానానికి పార్టీ ఆమోదం



## మెట్రో రెండో దశలో సరికొత్త హంగులు

- ఓచోట 'డబుల్ డెక్', మరోచోట భూగర్భ మార్గం
- మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశలో పలు ప్రత్యేకతలు, సవాళ్లు
- హకీంపేట విమానాశ్రయం సమీపంలో భూగర్భ మెట్రో మార్గం
- మదీనాగూడ, చందానగర్ మధ్య 1.2 కి.మీ పొడవైన డబుల్ డెక్

హైదరాబాద్

మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ ప్రత్యేకతలు, సవాళ్లతో కూడుకున్నది. ఈ మార్గం సంక్లిష్టమైన రైల్వే క్రాసింగ్‌లు, ఫ్లైఓవర్లు, హైటెన్షన్ విద్యుత్ లైన్లు, విమానాశ్రయ ప్రాంగణాల గుండా వెళ్లాల్సి ఉంటుంది. జేబీఎస్? నుంచి శామీర్‌పేట కారిడార్‌లో హకీంపేట విమానాశ్రయం రన్‌వే కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు హెచ్ఎండీఏ ప్రణాళిక చేసిన హైవే టన్నెల్ వెంబడి 1.65 కి.మీ మేర భూగర్భ మెట్రో మార్గాన్ని ప్రతిపాదించారు. అదేవిధంగా నాగోల్ - మిగతా7లో

# కేంబ్రిడ్జ్‌తో తెలంగాణ కొత్త బంధం

- విద్య, పరిశోధన, స్టార్టప్‌లపై భారీ ప్లాన్!
- సీఎం రేవంత్ కీలక చర్చలు!
- లండన్ కేంబ్రిడ్జ్ వర్సిటీని సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి బృందం
- విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్యంపై కేంబ్రిడ్జ్ ప్రతినిధులతో చర్చ
- హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు పెట్టాలని కోరిన సీఎం బృందం



హైదరాబాద్

లండన్‌లోని ప్రఖ్యాత కేంబ్రిడ్జ్ వర్సిటీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం సందర్శించింది. విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్యంపై కేంబ్రిడ్జ్ ప్రతినిధులతో సీఎం చర్చించారు. హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు పెట్టాలని కోరారు. యువపారిశ్రామికవేత్తలకు ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఇరువర్గాలు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు రామకృష్ణారావు, ప్రత్యేక సీఎస్ జయేశ్ రంజన్‌లు హాజరయ్యారు. మరోవైపు సీఎం రేవంత్ పర్యటనకు కేంద్రం నో - మిగతా7లో



## న్యాయమూర్తులు దేవుళ్లు కాదు

- ప్రతి తీర్పు సరైనదిగా ఉండకపోవచ్చు
- జస్టిస్ సంజయ్ కరోల్
- వీడ్కోలు ప్రసంగంలో జస్టిస్ సంజయ్ కరోల్ కీలక వ్యాఖ్యలు
- న్యాయమూర్తులు దేవుళ్లు కాదన్న జస్టిస్ సంజయ్
- చట్టాన్ని మాత్రమే కాదని, న్యాయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలన్న జస్టిస్ కరోల్

## 'ఇది ఎలాంటి 'ఆత్మనిర్భర్ భారత్'

- పండగ ముందు ప్రజలపై భారం'
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే ఫైర్
- చక్కెర ధరలను పెంపుపై ప్రభుత్వంపై మండిపడ్డ కాంగ్రెస్
- పండుగల సీజన్‌కు ముందే సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని ఆరోపణ




# కాంగ్రెస్‌లో పాత రోజులు

- కాంగ్రెస్‌లో పతాక స్థాయికి చేరిన కుమ్ములాటలు
- "అంతర్గత ప్రజాస్వామ్యం" అనే ముసుగులో నేతలు హద్దులు దాటి బహిరంగ విమర్శలకు దిగడం ఇప్పుడు గాంధీభవన్‌ను కుదిపేస్తోంది
- సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ సిద్ధాంతాలు ఒంటబట్టలేదు
- కాంగ్రెస్‌లో ఎప్పటినుంచో రగులుతున్న 'వలస నేతలు వర్సెస్ ఒరిజినల్ కాంగ్రెస్' వివాదానికి ఇది పరాకాష్ట
- ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులకు ప్రాధాన్యం దక్కుతోందని, ఉద్యమ కాలం నుంచి పార్టీని మోసిన పాత తరం నేతలు, ముఖ్యంగా బీసీ నాయకత్వం క్రమంగా పక్కకు నెట్టివేయబడుతోందనే అసహనం
- సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ సిద్ధాంతాలు ఒంటబట్టలేదని, పార్టీ క్రమంగా 'టీడీపీ కాంగ్రెస్'గా మారుతోందంటూ వ్యాఖ్యలు

హైదరాబాద్

కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ అని చెప్పుకుంటూ ఉంటారు. అసంతృప్తి ప్రకటనలు చేసే వారికి ఈ పేరు పెట్టుకున్నారు. ఇప్పుడీ కాంగ్రెస్ మార్క్ అంతర్గత ప్రజాస్వామ్యం హద్దులు దాటి పోతోంది. రాజగోపాల్ రెడ్డి నిరంతరం వివాదాస్పద ప్రకటనలు చేస్తున్నారు. అనిరుధ్ రెడ్డితో పాటు ఇటీవల చిన్నారెడ్డి కూడా అదే చేశారు. తాజాగా సుస్మితా పటేల్ సంచలనం సృష్టించారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని చేసిన ఘాటు వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లో తీవ్ర రాజకీయ కలకలాన్ని రేపాయి. సీఎం రేవంత్‌కు పార్టీ సిద్ధాంతాలు ఇంకా వంటబట్టలేదని, కాంగ్రెస్ క్రమంగా టీడీపీ కాంగ్రెస్ గా మారుతోందని ఆరోపిస్తూ ఆమె నేరుగా తీవ్రస్థాయిలో విమర్శలు చేయడం కాంగ్రెస్ కేడర్‌ను షాక్‌కు గురిచేసింది. వరంగల్ జిల్లా గీసుకొండలో జరిగిన ఒక కార్యక్రమంలో కొండా సుస్మిత మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పరకాల అసెంబ్లీ టికెట్ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం ప్రకటించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. - మిగతా7లో



# గచ్చిబౌలిలో ఘోర ప్రమాదం



- ఏడంతస్తుల భవనం కూలి ఇద్దరు మృతి
- అలాంటి నిర్మాణాలన్నీ కూల్చేస్తామన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్
- గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో కూలిన భవనం
- ఏడంతస్తుల భవనం కూలి పక్కనున్న అపార్ట్‌మెంట్‌పై పడిన శిథిలాలు
- శిథిలాల కింద నుంచి రెండు మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది
- పరిశీలించిన హైడ్రా కమిషనర్

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక


# గచ్చిబౌలిలో ఘనంగా అర్బన్ లక్స్ ఫెస్ట్ -- ఇంటర్‌గెలాక్టిక్ ఎడిషన్







**తెలుగు జ్యోతి ఆగస్టు 22 హైదరాబాద్:**

నగరంలోని గచ్చిబౌలిలో "అర్బన్ లక్స్ ఫెస్ట్ -- ఇంటర్‌గెలాక్టిక్ ఎడిషన్" ఘనంగా జరిగింది. వాఎ జుజవత్ం �= జుత్వత్తీఘఅఎవత్ం ఆధ్వర్యంలో ఆగస్టు 22న సంధ్యా కన్వెన్షన్, గచ్చిబౌలిలో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహించిన ఈ ఫెస్ట్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది.అంతరిక్షం, గెలాక్సీ నేపథ్యంతో ప్రత్యేకంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఇమ్మర్సివ్ జోన్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా నెబ్యులా ఛాంబర్, గెలాక్సీ కారిడార్ సందర్శకులకు వినూత్నమైన విజువల్ అనుభూతిని అందించాయి. రంగురంగుల లైటింగ్, గెలాక్సీ థీమ్ అలంకరణలు, ప్రత్యేక ఇన్‌స్టాలేషన్లు ఫెస్ట్‌కు మరింత ఆకర్షణను తీసుకొచ్చాయి.ఫెస్ట్‌లో ఫ్యాషన్, లైఫ్‌స్టైల్, బ్యూటీ, హోమ్ డెకర్, ఫుడ్ తదితర విభాగాలకు సంబంధించిన స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి. వివిధ రకాల ఉత్పత్తులను ఒకే వేదికపై చూసే అవకాశం లభించడంతో షాపింగ్ ప్రియులు ఉత్సాహంగా పాల్గొన్నారు.సంగీతం, వినోద కార్యక్రమాలు కూడా ప్రేక్షకులను అలరించాయి. లైవ్ మ్యూజిక్, ఎంటర్‌టైన్‌మెంట్ కార్యక్రమాలతో పాటు ప్రత్యేక థీమ్ ఆధారిత కార్యక్రమాలు సందర్శకులకు ఉత్సాహాన్ని అందించాయి. కుటుంబాలు, యువత, లైఫ్‌స్టైల్ మరియు ఎంటర్‌టైన్‌మెంట్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఫెస్ట్‌ను ఆస్వాదించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సంప్ర దాయ ఫెస్టివల్ కార్యక్రమాలకు భిన్నంగా ఆధునిక సాంకేతికత, వినోదం, లైఫ్‌స్టైల్ అంశాలను కలిపి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో ఇంటర్‌గెలాక్టిక్ ఎడిషన్ను రూపొందించినట్లు తెలిపారు.అర్బన్ లక్స్ ఫెస్ట్ విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులు, పాల్గొన్న బ్రాండ్లు, సందర్శకులు సంతోషం వ్యక్తం చేశారు.

## మురుగేశన్ వేలుకు రాష్ట్ర ఆర్టీఐ యాక్టివిస్ట్ విభాగం చైర్మన్‌గా నియామకం



**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి,ఆగష్టు 22:**

నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ (రిజి.) తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ యాక్టివిస్ట్ విభాగం చైర్మన్‌గా మురుగేశన్ వేలును నియమిస్తూ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మఖ్బూబ్ రాయ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఢిల్లీకి చెందిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఏడాది పాటు ఆయన ఈ బాధ్యతలను నిర్వర్తించనున్నారు. సమాజంలోని యువత, విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, చిన్నారులు తదితరులకు వారి హక్కులపై అవగాహన కల్పిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సంస్థ సూచించింది.మురుగేశన్ వేలును రాష్ట్ర చైర్మన్‌గా నియమించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంస్థకు కృతజ్ఞతలు తెలిపిన మురుగేశన్ వేలు, ప్రజల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

## సంగారెడ్డి సిరి డిజిటల్ టీవీ ఛానల్ ఎండి శంకర్రావు ను సన్మానిస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు కే జగన్.



**సంగారెడ్డి తెలుగు జ్యోతి దినపత్రిక 22 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి.**

ఈరోజు సంగారెడ్డి పట్టణంలో సిరి డిజిటల్ టీవీ ఛానల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి పట్టణ కౌన్సిలర్, బిజెపి రాష్ట్ర నాయకులు కే జగన్, సిరి డిజిటల్ టీవీ ఛానల్ ఎండి శంకర్రావు ను సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్.

# ఆమీన్ పూర్ అభివృద్ధికి మహా ప్రణాళిక. ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం..

రూ.8.19 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. కాలనీల్లో ఎమ్మెల్యే జిఎంఆర్‌తో కలిసి పర్యటించిన
మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి
ప్రజల వద్దకే వెళ్లి సమస్యలపై ఆరా..

**ఆమీన్ పూర్: తెలుగు జ్యోతి రిపోర్టు మన్నె ప్రసాద్**




మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తూ ఆమీన్ పూర్‌ను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతు న్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రతి కాలనీలో మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించడంతో పాటు, ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలతో సరిపెట్ట కుండా శాశ్వత పరిష్కారం చూపడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. శనివారం ఆమీన్ పూర్ డివిజన్ పరిధిలోని రాజేంద్ర రెడ్డి కాలనీ, సాయి అంబిక కాలనీ, పిఎన్ఆర్ కాలనీ, నరేంద్ర నగర్ కాలనీ, సాయిరామ్ ఎంక్లేవ్, శంకర్ గ్రీన్ హోమ్స్, బృందావన్ టీచర్స్ కాలనీ, నవ్య నందనవనం కాలనీ, నర్రేగూడెం రాజీవ్ గృహకల్ప కాలనీలలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి ఆమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మొత్తం రూ.8.19 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ప్రజల మధ్యకే వెళ్లి సమస్యలపై ఆరా కాలనీల్లో పర్యటించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో నేరుగా సమావేశమై స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సీసీ రోడ్లు, యూజీడీ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర సమస్యలను పరిశీలించారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అభివృద్ధి పనులు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా నాణ్యతా ప్రమాణాలతో పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ప్రతి ఇంటికీ తాగునీరు.. శాశ్వత పరిష్కారమే లక్ష్యం ఆమీన్ పూర్ పరిధిలో దశాబ్దాలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే అనేక ప్రాంతాలకు తాగునీటి సరఫరాను అందుబాటులోకి తీసుకువ చ్చామని, కొత్తగా ఏర్పడుతున్న కాలనీలకు కూడా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా మని చెప్పారు.

**ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.**

ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

కాలనీల్లోని ప్రభుత్వ స్థలాలు, పార్కులు ఆక్రమణలకు గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిఎంఆర్ తెలిపారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పార్కుల అభివృద్ధితో పాటు పచ్చదనం పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ స్థలాలు ప్రజా అవసరాలకే వినియోగపడేలా పరిరక్షిస్తామని స్పష్టం చేశారు. కాలనీల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా అవసరమైన మేరకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి నిరంతర పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకుంటు న్నట్లు వెల్లడించారు.పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక వసతులు ఆమీన్ పూర్ వేగంగా విస్తరిస్తుండటంతో కొత్త కాలనీలు ఏర్పడుతున్నాయని, దీంతో విద్యుత్ వినియోగం కూడా గణనీయంగా పెరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన సబ్‌స్టేషన్లు, అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో పాటు విద్యుత్ మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న అవసరాలతో పాటు భవిష్యత్‌లో పెరగనున్న విద్యుత్ డిమాండ్‌ను కూడా దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో పనులు చేపడుతున్నామని చెప్పారు.

**అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకం**

ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపునిచ్చారు.




పనుల నాణ్యతను ప్రజలు పర్యవేక్షించాలని, ఎక్కడైనా లోపాలు కనిపిస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. అవసరమైన చోట నిధులు సమకూర్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

**ఆమీన్ పూర్ అభివృద్ధి నిరంతర ప్రక్రియ**

ఆమీన్ పూర్‌లో అభివృద్ధి ఒకరోజుతో ముగిసే కార్యక్రమం కాదని, ఇది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రతి కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తన లక్ష్యమని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతి నిధులు, అధికారులు, కాలనీ సంక్షేమ సంఘాలు, ప్రజల సమన్వయంతో ఆమీన్ పూర్‌ను మరింత అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమీన్ పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ ఎంపీపీ దేవానందం, డీఈ వెంకటరమణ, మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి, కొల్లూరి చంద్రకళ గోపాల్, కొల్లూరి మల్లేష్, బిజిలి రాజు, నవనీత జగదీష్, బోయిని బాలమణి బాలరాజు, యూసుఫ్, మాజీ కోఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యూనుస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, నల్ల మాధవరెడ్డి, తుమ్మల ప్రతాప్ రెడ్డి, మకాం మల్లేష్, బాల్ రెడ్డి, చంద్రశేఖర్, నరసింహ రెడ్డి, ఐలాపూర్ నర్సింగ్ రావు, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ నారగాని రాంబాయి...





పేద ప్రజల ఆహార భద్రతే లక్ష్యంగా ముమ్మరంగా సర్పంచ్ చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ...
ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్,





ప్రజాప్రతినిధులు మరియు అధికారులు...

చింతకాని ఖమ్మం జిల్లా ఆగస్టు 22 తెలుగు జ్యోతి ప్రతినిధి;

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫుడ్ సెక్యూరిటీ (రేషన్) కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో శనివారం పంపిణీ మహోత్సవం నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సివిల్ సప్లై (పౌరసరఫరాల) శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన ఫుడ్ సెక్యూరిటీ కార్డులను గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా అందజేశారు. నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత/సబ్సిడీ రేషన్ సౌకర్యాలు మరియు సంక్షేమ ఫలాలను లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదరికాన్ని జయించి, ప్రతి ఒక్కరికీ ఆహార భద్రత కల్పించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా ప్రసంగించారు. వీరితోపాటు ఉప సర్పంచ్ అంబటి శరత్, 11వ వార్డ్ మెంబర్ జై కుమార్, 9వ వార్డ్ మెంబర్ అన్నెపోగు రవి, గ్రామ కార్యదర్శి (సెక్రెటరీ) చిరంజీవి, సివిల్ సప్లై శాఖ సిబ్బంది మరియు గ్రామ లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వార్డు సభ్యుడు మడుపల్లి ప్రసాద్ మాతృమూర్తి హఠాన్మరణం...



ఘనంగా నివాళులర్పించిన గురు ఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురుప్రసాద్...

ఎర్రుపాలెం ఖమ్మం జిల్లా ఆగస్టు 22 తెలుగు జ్యోతి ప్రతినిధి:

మధిర నియోజకవర్గం, ఎర్రుపాలెం మండలం, రామన్నపాలెం గ్రామంలో తీవ్ర శోకఛాయలు అలముకున్నాయి. గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మడుపల్లి ప్రసాద్ మాతృమూర్తి శుక్రవారం నాడు గుండెపోటుతో హఠాత్తుగా కన్నుమూశారు. ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామంలో విషాద వాతావరణం నెలకుంది. ?సమాచారం అందుకున్న గురు ఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురుప్రసాద్ రామన్నపాలెం చేరుకుని, అమరజీవి భౌతికకాయాన్ని సందర్శించారు. ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి అశ్రునయనాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల ఊరేగింపులో పాల్గొని, చివరివరకు తోడుగా నిలిచారు. ?ఈ సందర్భంగా గురుప్రసాద్ మాతృమూర్తిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆమె భర్త జానుకోటిని, కుమారుడు (వార్డు సభ్యుడు) ప్రసాద్‌ను మరియు వారి పిల్లలను ఓదార్చారు. "తల్లి ప్రేమ అమూల్యమైనదని, ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని" పేర్కొంటూ వారికి నైతిక స్థైర్యాన్ని కల్పించారు. వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ?ఈ నివాళి కార్యక్రమంలో గురుప్రసాద్‌తో పాటు ముఖ్య నాయకులు, ప్రముఖులు బొబ్బిళ్ళపాటి రమేష్, కొత్తపల్లి ప్రభాకర్, వేల్పుల ప్రభాకర్, కొత్తపల్లి ప్రశాంత్, మడుపల్లి ఉద్దండుబాబుతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, బంధువులు పాల్గొని అంతిమ వీడ్కోలు పలికారు.

# బీరంగూడ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానానికి మహర్దశ

పర్యావరణ పరిరక్షణతో పాటు ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు.. భక్తులకు మరిన్ని సౌకర్యాలు

బీరంగూడ, ఆగస్టు 22 (తెలుగు జ్యోతి):

సంగారెడ్డి జిల్లా బీరంగూడ గుట్టపై కొలువుదీరిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణతో పాటు ఆలయ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో శనివారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'డివైన్ వేస్ట్ కలెక్షన్ డ్రైవ్' కార్యక్రమాన్ని నిర్వహించగా, అదే సమయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆలయ భవిష్యత్ అభివృద్ధి పనులపై స్థల పరిశీలన చేపట్టారు. దీంతో ఆలయంలో ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధికి సమగ్ర చర్యలు చేపట్టనున్నట్లు స్పష్టమైంది.

**పాత దేవతా చిత్రాల సేకరణ**

భక్తులు పూజల్లో ఉపయోగించిన పాత దేవతా చిత్రాలు, ఫొటోలు, ఫ్రేములు, చెక్క వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా పర్యావరణహితంగా నిర్వహించాలనే ఉద్దేశంతో 'డివైన్ వేస్ట్ కలెక్షన్ డ్రైవ్' నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు తమ వద్ద ఉన్న పాత దేవతా చిత్రాలు, ఫ్రేములు, ఇతర పూజా సంబంధిత వస్తువులను ప్రత్యేక సేకరణ కేంద్రానికి తీసుకువచ్చి అధికారులకు అందజేశారు. సేకరించిన వస్తువులను ఫ్రేములు, చెక్క, కాగితం తదితరాలుగా వేరు చేసి పునర్వినియోగం, రీసైక్లింగ్‌కు అనుగుణంగా నిర్వహించారు. భక్తి భావంతో పూజించిన దేవతా చిత్రాలను నిర్లక్ష్యంగా రోడ్లపై, చెరువుల వద్ద లేదా చెత్తకుప్పల్లో పడేయకుండా ఇలాంటి ప్రత్యేక సేకరణ కార్యక్రమాలకు అందజేయాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో దేవనాదం, చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ భక్తి భావనతో పాటు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణానికి హాని కలగకుండా పూజా సామగ్రిని శాస్త్రీయంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

**ఆలయ అభివృద్ధిపై అధికారుల స్థల పరిశీలన**

ఇదిలా ఉండగా, బీరంగూడ గుట్టపై ఉన్న శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధి పనులపై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ప్రత్యేకంగా స్థల పరిశీలన చేపట్టారు. దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ శర్మ, అసిస్టెంట్ ఇంజనీర్ తులసీరామ్, అసిస్టెంట్ స్థపతి వెంకటేశ్వరరావు ఆలయాన్ని సందర్శించారు. ఆలయ ఈవో దేవనాదం, చైర్మన్ సుధాకర్ యాదవ్, పాలకమండలి సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఆలయ భవిష్యత్ అవసరాలు, పెరుగుతున్న భక్తుల రాకపోకలు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులు చర్చించారు.









**16 వసతి గృహాలు.. హోమశాల.. వేద పాఠశాల**

ఆలయంలో శివాలయ విగ్రహం ఏర్పాటు, 16 వసతి గృహాలు, హోమశాల, వేద పాఠశాల, సోలార్ వ్యవస్థతో పాటు భక్తులకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు సంబంధించిన స్థలాలను అధికారులు పరిశీలించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆలయ ప్రాంగణాన్ని మరింత విస్తృతంగా, సుందరంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించిన ప్లానింగ్, ఎస్టిమేషన్లు, కొటేషన్లు సిద్ధం చేసి, అవసరమైన ప్రభుత్వ ప్రక్రియలను పూర్తి చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. అన్ని అనుమతులు, ప్రక్రియలు పూర్తయిన అనంతరం పనులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**భక్తులకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం**

బీరంగూడ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానానికి భక్తుల రాక రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వారికి మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆలయ అధికారులు పేర్కొన్నారు. వసతి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, వేద విద్య, పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ అవసరాల వంటి అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

ఆలయాన్ని కేవలం ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా భక్తులకు ప్రశాంతమైన వాతావరణం, పరిశుభ్రమైన పరిసరాలు, ఆధునిక మౌలిక వసతులు అందించేలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఒకవైపు పాత దేవతా చిత్రాల సేకరణ ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూనే, మరోవైపు ఆలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ఎమ్మెల్యే మేనకోడలు వివాహానికి పెళ్లి పత్రిక మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్



షాద్‌నగర్, ఆగస్టు 22:

రాజకీయంగా భిన్న పార్టీలకు చెందిన నాయకులు కుటుంబ శుభకార్యాల సందర్భంగా ఆత్మీయంగా కలుసుకోవడం మంచి సంప్రదాయానికి నిదర్శనంగా నిలిచింది. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బీఆర్ఎస్ యువనేత, మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 27న శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్‌లో జరగనున్న తన మేనకోడలు రాణి--శివకుమార్ వివాహానికి కేశంపేట్ మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే శంకర్ ఆహ్వానించారు. రాజకీయాలు వేరు.. వ్యక్తిగత సంబంధాలు వేరు అనే సందేశాన్ని చాటుతూ ఇరువురు నేతలు ఆత్మీయంగా కలుసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా, కేశంపేట మండలం ఏక్లాస్‌ఖాన్‌పేటలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నివాసానికి ఎమ్మెల్యే శంకర్ వెళ్లి కేశంపేట్ మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కుటుంబ సభ్యులను కూడా వివాహానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, సీతారాములు, వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి.. ప్రజలకు పటాన్‌చెరు పోలీసుల అవగాహన

పటాన్‌చెరు, ఆగస్టు 22 (తెలుగు జ్యోతి): మన్నే ప్రసాద్

రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పటాన్‌చెరు పోలీసులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పటాన్‌చెరు మిత్ర గ్రౌండ్‌లో శనివారం సాయంత్రం వాకర్స్‌కు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు. పటాన్‌చెరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. రవీందర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

**అనుమానాస్పద లింకులతో జాగ్రత్త**

తెలియని వ్యక్తుల నుంచి వచ్చే అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని పోలీసులు సూచించారు. బ్యాంకు ఖాతాలు, ఏటీఎం లేదా డెబిట్ కార్డు వివరాలు, ఓటీపీ, పిన్ నంబర్లు, పాస్‌వర్డ్‌లు వంటి రహస్య సమాచారాన్ని ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు వివిధ రకాల ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఈ-మెయిల్స్, నకిలీ ఆన్‌లైన్ ఆఫర్ల ద్వారా ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు.

**అత్యాశకు పోతే.. మోసపోయినట్లే**

ఆన్‌లైన్‌లో ఆకర్షణీయమైన ఆఫర్లు, బహుమతులు, ఉద్యోగ అవకాశాలు, లోన్లు, పెట్టుబడుల పేరుతో వచ్చే సందేశాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఏదైనా అనుమానాస్పద కాల్ లేదా మెసేజ్ వచ్చినప్పుడు తొందరపడి స్పందించకుండా, సంబంధిత సంస్థ అధికారిక వివరాల ద్వారా నిజస్వరూపాన్ని నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు ప్రజల అత్యాశ, భయం, తొందరపాటు నిర్ణయాలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని, అప్రమత్తతతోనే ఇలాంటి నేరాలను అడ్డుకోవచ్చని సీఐ ఎం. రవీందర్ వివరించారు.

**మోసానికి గురైతే వెంటనే సమాచారం**

ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు లేదా సంబంధిత సైబర్ క్రైమ్ అధికారులకు సమాచారం అందించాలని సీఐ సూచించారు. మోసానికి గురైన వెంటనే స్పందించడం ద్వారా నష్టాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు సురక్షితమైన డిజిటల్ వినియోగంపై అవగాహన పెంచుకోవాలని, కుటుంబ సభ్యులు, ముఖ్యంగా వృద్ధులు, యువతకు కూడా సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని పోలీసులు కోరారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ పటాన్‌చెరు పోలీసులు నిర్వహిస్తున్న ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సైబర్ నేరాల నియంత్రణకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు పోలీసు సిబ్బంది, మిత్ర గ్రౌండ్ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధాపూర్ డంపింగ్ యార్డు రద్దు జీవో ఆర్టీ నంబర్ 641ను వెనక్కి తీసుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఎస్‌డీవీపీ జేఏసీ వినతి

**షాద్‌నగర్ ప్రతినిధి, ఆగస్టు 22 (తెలుగు జ్యోతి):**

కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో 'ఏకో టౌన్' పేరుతో ప్రతిపాదించిన డంపింగ్ యార్డును రద్దు చేయాలని కోరుతూ సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. 86 ఎకరాల భూమిని జీహెచ్‌ఎంసీకి బదలాయిస్తూ జారీ చేసిన జీవో ఆర్టీ నంబర్ 641ను వెంటనే వెనక్కి తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ డంపింగ్ యార్డు ఏర్పాటు వల్ల సిద్ధాపూర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోని సుమారు 50 గ్రామాల ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. చెత్త నుంచి వెలువడే దుర్వాసనతో పాటు లీచెట్ భూగర్భ జలాలను కలుషితం చేసే ప్రమాదం ఉందని తెలిపారు. చెత్త కుళ్లే సమయంలో మీథేన్, కార్బన్ డయాక్సైడ్, హైడ్రోజన్ సల్ఫైడ్ వంటి వాయువులు విడుదలై వాయు కాలుష్యానికి కారణమవుతాయని, దీనివల్ల శ్వాసకోశ సమస్యలు, ఆస్తమా, అలర్జీలు, చర్మ వ్యాధులు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.హిమాయత్ సాగర్‌కు కాలుష్య ముప్పు:ఈ ప్రాంతంలోని గొలుసుకట్టు చెరువుల ద్వారా కలుషిత నీరు హిమాయత్ సాగర్‌లోకి చేరే ప్రమాదం ఉందని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. హైదరాబాద్‌కు తాగునీరు అందించే హిమాయత్ సాగర్ జలవనరులు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒకవైపు మూసీ సుందరీకరణ పేరుతో కాలుష్యాన్ని తగ్గించేందుకు చర్యలు చేపడుతూ, మరోవైపు కాలుష్యానికి కారణమయ్యే డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడం సరికాదని అన్నారు.



**విమానాశ్రయం, గ్యాస్‌లైన్ భద్రతపైనా ఆందోళన:**
డంపింగ్ యార్డు ప్రతిపాదిత ప్రాంతం విమానాశ్రయానికి సమీపంలో ఉండటంతో చెత్త కారణంగా ఆకర్షితమయ్యే పక్షుల వల్ల విమానాల రాకపోకలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని జేఏసీ నాయకులు తెలిపారు. అదేవిధంగా ప్రతిపాదిత ప్రాంతంలో భూగర్భ గ్యాస్‌లైన్ ఉండటంతో భవిష్యత్తులో ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డు ఏర్పాటుతో పరిసర ప్రాంతాల్లో భూముల విలువలు పడిపోయే ప్రమాదం ఉందని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం అందడం కష్టమవుతుందని పేర్కొన్నారు.

**చట్టసభల్లో ప్రజల గొంతుక వినిపించాలి:**
డంపింగ్ యార్డు రద్దు కోసం ఇప్పటికే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి చేస్తున్నారని గుర్తు చేసిన జేఏసీ నాయకులు, ప్రజల తరఫున చట్టసభల్లో బలంగా పోరాడి జీవో ఆర్టీ నంబర్ 641ను రద్దు చేయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ "డంపింగ్ యార్డు రద్దు కోసం నా వంతు కృషి చేస్తున్నానని మీరు గుర్తించారు కదా. తప్పకుండా డంపింగ్ యార్డు రద్దు కోసం చట్టసభలో పోరాటం చేస్తా. ప్రజల పక్షాన నా వంతు కృషి చేస్తా" అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మూడావత్ రాంబాల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్, కో-చైర్మన్లు బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, వడ్డే బాలయ్య, ఈశ్వర్ నాయక్, భూక్యా రజిత, కో-కన్వీనర్లు రవీంద్రనాథ్, శ్రీకాంత్, పవన్ చౌహాన్, మహేష్, సలహాదారు అబ్దుల్ రబ్ జామి, నాయకులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ షైన్ హైస్కూల్లో ఘనంగా 'గ్రీన్ ప్లాంటేషన్ డే'..





మొక్కలు నాటిన డైరెక్టర్లు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు..
పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది: పాఠశాల యజమాన్యం..

**బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 22 తెలుగు జ్యోతి ప్రతినిధి:**

స్థానిక షైన్ హైస్కూల్లో శనివారం నాటి రోజున 'గ్రీన్ ప్లాంటేషన్ డే' (మొక్కలు నాటే కార్యక్రమం) అత్యంత వైభవంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.పర్యావరణ పరిరక్షణ మరియు చెట్ల ప్రాముఖ్యతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ మొక్కల పెంపకం కార్యక్రమాన్ని షైన్ హైస్కూల్ డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్ గారు పాఠశాల ఆవరణలో మొదటి మొక్కను నాటి అధికారికంగా ప్రారంభించారు. ఆయనతో పాటు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు.

**పాఠశాల కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా మాట్లాడుతూ...**
"ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి చెట్లే ఏకైక మార్గం. మొక్కలను నాటడం మరియు వాటిని సంరక్షించడం వల్ల భూమిపై కాలుష్యం తగ్గి, మనందరికీ స్వచ్ఛమైన ఆక్సిజన్ (గాలి) లభిస్తుంది. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద కూడా మొక్కలను పెంచాలి" అని పిలుపునిచ్చారు.

**పాఠశాల డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్ మాట్లాడుతూ...**
"భావి తరాల బంగారు భవిష్యత్తుకు మనం ఇచ్చే గొప్ప కానుక పచ్చని వాతావరణమే.విద్యార్థులందరూ చిన్నతనం నుంచే ప్రకృతిని ప్రేమించడం, వాతావరణాన్ని కాపాడుకోవడం అలవాటు చేసుకోవాలి. మనం నేడు నాటే ప్రతీ ఒక మొక్క భవిష్యత్తులో రాబోయే తరాలకు ఎంతోగానో ఉపయోగపడుతుంది" అని తెలిపారు.పర్యావరణాన్ని చైతన్యపరిచేలా సాగిన ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా, డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటి పాముల శ్వేత, అడ్మినిస్ట్రేటర్ దేగల వేలాద్రి, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# జర్నలిస్ట్ మంద సత్యానందం కుటుంబానికి అండగా మిత్రులు: రూ. 4.52 లక్షల భారీ విరాళం సేకరణ...

పిల్లల భవిష్యత్తు కోసం రూ. 4.50 లక్షల ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్లు అందజేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు...

**బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 22 తెలుగు జ్యోతి ప్రతినిధి:**

బోనకల్ మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన ప్రముఖ విలేకరి మంద సత్యానందం ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన సంగతి తెలిసిందే. ఆయన ఆకస్మిక మృతితో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాన్ని, వారి ముగ్గురు పిల్లలను ఆదుకోవడానికి యూటీఎఫ్ జిల్లా నాయకుడు వల్లంకొండ రాంబాబు ముందుకు వచ్చారు.?సత్యానందం కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చేందుకు "సత్యానందం కుటుంబానికి ఆర్థిక చేయూత" పేరుతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, మిత్రులందరికీ పిలుపునిచ్చారు. ఈ పిలుపునకు స్పందించిన సుమారు 200 మంది దాతలు, మిత్రులు ముందుకు వచ్చి రూ.4,52,000 ఆర్థిక సహాయాన్ని అందించారు.

**?రూ. 4.50 లక్షల ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ల అందజేత..**
?సేకరించిన మొత్తం నుండి రూ. 4.50 లక్షలను పిల్లల చదువులు, భవిష్యత్ అవసరాల నిమిత్తం లక్ష్మీపురం సొసైటీలో వారి పేరు మీద ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. శుక్రవారం లక్ష్మీపురం సొసైటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ఎఫ్.డి బాండ్లను కుటుంబ సభ్యులకు సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రరావు, సర్పంచ్ మంద కరుణ, ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, మరియు యూటీఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు చేతుల మీదుగా అందజేశారు.
మానవత్వానికి నిదర్శనం -- నాయకుల ప్రశంసలు..
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సత్యానందం



అకాల మరణంతో చిన్నాభిన్నమైన ఆ కుటుంబానికి భరోసా కల్పించేందుకు దాతలు అందించిన ఈ సాయం ఎంతో విలువైనది. దాతల నుంచి సేకరించిన మొత్తాన్ని పిల్లల చదువులకు, వారి భవిష్యత్తుకు పూర్తి భద్రతనిచ్చేలా వినియోగించాలనే ఉద్దేశంతోనే ఈ ఫిక్స్డ్ డిపాజిట్ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కష్టకాలంలో ఒక మిత్రుని కుటుంబానికి అంతా ఏకమై అండగా నిలవడం మానవత్వానికి నిదర్శనమని పేర్కొంటూ, స్పందించిన ప్రతీ ఒక్క దాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.భవిష్యత్తులో కూడా సత్యానందం కుటుంబానికి తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో నాయకులు వల్లంకొండ సురేష్, కొమ్ము శ్రీనివాసరావు, ఇరుగు జానేష్, తమ్మారపు లక్ష్మణరావు, పసుపులేటి వెంకటేశ్వర్లు, ఎర్రబోయిన అప్పారావు, నల్లమోతు నాగేశ్వరరావు, ముత్తరపు రవి, మంద జాన్, కల్యాణపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఘనంగా వరల్డ్ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్--2026

**తెలుగు జ్యోతితెలుగు జ్యోతి ఆగస్టు 22 హైదరాబాద్:**

గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో ఆగస్టు 21, 22, 23 తేదీల్లో వరల్డ్ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్--2026 ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ అంతర్జాతీయ స్థాయి పోటీలను మీనా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.దేశ, విదేశాలకు చెందిన తైక్వాండో క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులు ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్నారు. వివిధ విభాగాల్లో జరుగుతున్న పోటీల్లో క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుంటున్నారు. వేగం, నైపుణ్యం, క్రమశిక్షణ, పట్టుదలతో క్రీడాకారులు ప్రదర్శిస్తున్న పోరాట పటిమ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.ఈ సందర్భంగా నిర్వాహకురాలు మీనా మాట్లాడుతూ యువ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి వేదికను అందించడంతో పాటు తైక్వాండో క్రీడ అభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ఈ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ఇటువంటి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఛాంపియన్‌షిప్‌లో ఆగస్టు 21, 22, 23 తేదీల్లో వివిధ కేటగిరీల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. దేశ, విదేశాల నుంచి వచ్చిన క్రీడాకారులు తమ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఛాంపియన్‌షిప్‌ను విజయవంతం చేస్తున్నారు.
కోచ్‌లు, అధికారులు, వాలంటీర్లు, క్రీడాకారులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకురాలు మీనా కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ వేదికగా జరుగుతున్న ఈ అంతర్జాతీయ పోటీలు తెలంగాణలో తైక్వాండో క్రీడకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.







Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# చిన్నమండవ -- చొప్పకట్లపాలెం రహదారి పనులకు శ్రీకారం: రూ.6 కోట్లతో జంగిల్ క్లియరెన్స్ ప్రారంభం...






**చింతకాని ఖమ్మం జిల్లా ఆగస్టు 22 తెలుగు జ్యోతి ప్రతినిధి:**

చింతకాని మండలం చిన్నమండవ గ్రామం నుండి బోనకల్ మండలం చొప్పకట్లపాలెం వరకు నిర్మించనున్న నూతన రహదారి పనులకు శనివారం ఘనంగా అంకురార్పణ జరిగింది.సుమారు రూ.6 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ బి.ఆర్.ఆర్ రహదారి నిర్మాణంలో భాగమైన జంగిల్ క్లియరెన్స్ (చెట్ల తొలగింపు) పనులను కాంగ్రెస్ పార్టీ మరియు స్థానిక ప్రజాప్రతినిధులుఅధికారికంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక దృష్టి సారించి, నిధులు మంజూరు చేయించడంతో ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోంది.?ముఖ్య నేతల చేతుల మీదుగా పనులు ప్రారంభం జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమానికి పలువురు కీలక నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రారంభించారు.అంబటి వెంకటేశ్వరరావు మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్,కన్నెబోయిన గోపి చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,?తంగిరాల మాధవి స్థానిక ఉప సర్పంచ్,ఎక్స్. మడిపల్లి భాస్కర్ ఖమ్మం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హాజరైన ప్రముఖులుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కూరపాటి కిషోర్, బంజర నాగార్జున,నెల్లూరు కోటేశ్వరరావు, ఆలస్యం బసవయ్య, మరీదు రామకృష్ణ,పరసగాని సతీష్,డొక్కుపర్తి గోపాలరావు, శ్యామకూరి రామారావు,మరియు ఇతర కాంగ్రెస్ శ్రేణులు మారనున్న రెండు మండలాల రూపురేఖలు ఈ రహదారి నిర్మాణం పూర్తయితే చింతకాని మరియు బోనకల్ మండలాల నడుమ రవాణా వ్యవస్థ మెరుగవ్వడమే కాకుండా, రాకపోకలు అత్యంత సులభతరం కానున్నాయి.చిన్నమండవ - చొప్పకట్లపాలెం మధ్య ప్రయాణ దూరం తగ్గుతుంది. రవాణా సౌకర్యం గ్రామీణ ప్రాంతాల మధ్య వ్యాపార, వ్యవసాయ రవాణా మెరుగుపడుతుంది.నిధులు మంజూరు చేయించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాలనీ సమస్య లు, సదుపాయాలుపై పర్యటించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతి నిది ఆగస్టు22**

భౌరంపేట్ డివిజన్ సింహపురి కాలనీ డి బ్లాక్ లో సమస్యలపై పర్యటించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా కాలనీలో పాదయాత్ర నిర్వహిస్తూ కాలనీ నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ముఖ్యంగా రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ సౌకర్యాలు, పార్కు అభివృద్ధి, పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటుతో సహా అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని నివాసితులు కోరారు. వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం లహరి గ్రీన్ పార్కులో మొక్కలు నాటారు. ప్రజలకు సరైన మౌలిక సదుపాయాలు, ప్రాథమిక సౌకర్యాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని అన్నారు. నివాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బౌరంపేట ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళి యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు ఎస్వీ సురేందర్ రెడ్డి, ధర్మా రెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, సంజీవ్, బైండ్ల గోపాల్, కిరణ్, సాంభ శివారెడ్డి, ఏఈ సురేందర్ నాయక్, సింహపురి కాలనీ డి బ్లాక్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, అంజి యాదవ్, లహరి గ్రీన్ పార్క్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్యామ్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ విష్ణు మరియు నాయకులు, కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# సుభాష్‌నగర్ స్టీల్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి

**ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం**
**చూపాలి: ఆకుల సతీష్ అండ్ టీమ్**
**తెలుగు జ్యోతి న్యూస్ సుభాష్ నగర్: ఆగస్టు 22**



కుత్బుల్లాపూర్: సుభాష్‌నగర్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకుల సతీష్ అండ్ టీమ్ డిమాండ్ చేసింది. శనివారం ఆకుల సతీష్ ఆధ్వర్యంలోని బృందం బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించింది.గత ఎనిమిది నెలలుగా నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బృందం ఆవేదన వ్యక్తం చేసింది. కుత్బుల్లాపూర్ గ్రామం, అయోధ్యనగర్ చౌరస్తా నుంచి సుచిత్ర వరకు ప్రతిరోజూ భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోందని, ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంది.స్టీల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యకు గణనీయమైన పరిష్కారం లభించే అవకాశం ఉందని ఆకుల సతీష్ అండ్ టీమ్ తెలిపింది. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

బ్రిడ్జి ప్లానింగ్‌లో పలుమార్లు మార్పులు చేయడం వల్లే నిర్మాణ పనుల్లో జాప్యం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారని బృందం తెలిపింది. అభివృద్ధి పనుల్లో రాజకీయ కారణాలతో జాప్యం జరిగితే చివరికి నష్టపోయేది సామాన్య ప్రజలేనని పేర్కొంది.

ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలను దృష్టిలో ఉంచుకుని జోనల్ కమిషనర్ ప్రత్యేకంగా దృష్టి సారించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి స్టీల్ బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు."రాజకీయాలకు అతీతంగా ప్రజల సౌకర్యమే లక్ష్యంగా అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి" అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, కంది శ్రీరాములు, హనుమాన్ జీ తదితరులు పాల్గొన్నారు.

## 275వ డివిజన్‌లో సర్ పై అవగాహన సమావేశం





**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 22**

నిజాంపేట సర్కిల్ బండారిలేఔట్ 275వ డివిజన్‌లో సర్ ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై బండారిలేఔట్ కాంగ్రెస్ నాయకులతో కలిసి చర్చించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డివిజన్ రావూరి మల్లేశ్వరరావు, అధ్యక్షుడు వాసు వరగాని . ఈ సమావేశంలో గత నెల రోజుల క్రితం నిర్వహించిన సర్ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన ఓటర్ల జాబితాలో మీ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోవలని ఓటర్ ఐడి ద్వారా సంబంధిత యాప్ సర్ డ్రాఫ్ట్ లిస్ట్ లేదా అధికారిక వెబ్సైట్లో మీ ఓటు వివరాలు ఉన్నాయో లేదో చెక్ చేసుకోవలన్నారు.ఓటు ఉన్నట్లయితే నోటీసు వచ్చిందా లేదా చెక్ చేసుకోవలని బి ఎల్ ఓ ద్వారా లేదా ఆన్లైన్ లో మీకు నోటీసు జారీ అయిందా లేదఅని తెలుసుకోవలన్నారు.నోటీసు వచ్చినట్లయితే సంబంధిత పత్రాలను ఆన్లైన్లో దర్యాప్తు చేయాలని లేదా సంబంధిత బి ఎల్ వో కు అందజేయలన్నారు. మీ యొక్క ఓటు ఓటు ఆన్లైన్ లేదా డ్రాఫ్ట్ లిస్ట్‌లో లేకపోతే ఫారెన్ 6 ద్వారా కొత్త ఓటు కోసం నమోదు చేసుకోవలన్నారు.చిరునామా లేదా పేరులో మార్పులు ఉంటే ఫారం-8 ద్వారా పేరు, చిరునామా తదితర వివరాల్లో అవసరమైన మార్పులు చేసుకోండి. లిస్ట్‌లో మీ పేరు లిస్ట్‌లో ఉన్నట్లయితే, సంబంధిత బి ఎల్ ఓ ను కలిసి మీ గుర్తింపు పత్రాలతో వివరాలను పరిశీలించుకుని, అవసరమైన ప్రక్రియ ద్వారా మీ ఓటు వివరాలను సరి చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా మీ పేరు, ఓటు వివరాలు మరియు నోటీసు స్టేటస్‌ను చెక్ చేసుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణ ,దీపక్ ,శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో 22 కిలోల గంజాయి చాక్లెట్లు స్వాధీనం

**నలుగురు వ్యక్తుల అరెస్ట్.. మహారాష్ట్రకు చెందిన మహిళ కూడా అదుపులో**
**తెలుగు జ్యోతి న్యూస్ జగద్గిరిగుట్ట : ఆగస్టు 22**



జగద్గిరిగుట్ట: మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు చేపట్టిన తనిఖీల్లో భారీగా గంజాయి చాక్లెట్లు పట్టుబడ్డాయి. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని మహదేవపురంలో శనివారం ఎస్ ఓ టి కుత్బుల్లాపూర్ సిబ్బంది, జగద్గిరిగుట్ట పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో సుమారు 22 కిలోల గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు చేపట్టగా.. గంజాయి చాక్లెట్లను అక్రమంగా తరలిస్తున్న నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. అరెస్టయిన వారిలో బురాని కమల్ సింగ్ (యెల్లమ్మబండ, కూకట్‌పల్లి), భడ్డా నేపాల్ సింగ్, భడ్డా దీపక్ సింగ్ (ఇద్దరూ రోడామేస్త్రీనగర్), జ్యోతి కౌర్ అలియాస్ కాళీ (నాందేడ్, మహారాష్ట్ర) ఉన్నారు.
నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద ఉన్న గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గంజాయి చాక్లెట్లను ఎక్కడి నుంచి తీసుకువచ్చారు? ఎక్కడికి తరలిస్తున్నారు? ఈ అక్రమ రవాణా వెనుక మరెవరెవరి ప్రమేయం ఉంది? అనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగానికి పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఎస్ ఓ టి కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్ట పోలీసులు సమన్వయంతో చేపట్టిన ఈ ఆపరేషన్‌లో 22 కిలోల గంజాయి చాక్లెట్లు పట్టుబడటం స్థానికంగా కలకలం రేపింది.

## కొండాపూర్ కాంప్లెక్స్ సమావేశంలో నూతన ఎంఈఓ కు సన్మానం.

**తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 22 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**



సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం నూతన ఇంచార్జి విద్యాధికారిగా జెడ్పిహెచ్ఎస్ కొండాపూర్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎలిజబెత్ ఇన్చార్జి (ఎం ఈ ఓ) గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ అందరి సహకారం ఉండాలని, అందరం సమన్వయంతో పని చేద్దామని సూచించారూ.

# ఒక ఫోటో వేయి పదాల భావాన్ని తెలియజేస్తుంది.

**డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ,ఎస్ పి పరితోష్ పంకజ్.**
**సంగారెడ్డిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు.**

తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు
22 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సంగారెడ్డి కలెక్టరేట్ లో గ్రీవెన్స్ ఆల్ లో ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ దాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజల వనచేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అతిథులు ఫోటో జర్నలిస్టులు అందరికీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఒక ఫోటోను చూడగానే దానికి సంబంధించిన జ్ఞాపకాలు మనసులో మొదలవుతాయని అన్నారు, చరిత్రలో నిలిచిపోయే విధంగా ఎన్నో ఛాయాచిత్రాలను ఎండనకా, వాననక నిరంతరం వృత్తిపట్ల అంకితాభావంతో ఫోటో జర్నలిస్టులు చత్రీకరిస్తున్నారని, సమాజ సేవలో వారు కీలకపాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఫోటో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు



కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, తనకు ఫోటోగ్రఫీ అంటే ఎంతో ఇష్టం అని తెలిపారు. చిన్నతనంలో రీల్ కెమెరాలతో ఫోటోలు తీసి, అనంతరం ఫోటో ల్యాబ్ కు వెళ్లి వాటిని ప్రింట్ చేయించుకునే రోజులను గుర్తు చేసుకున్నారు. జీవితంలో కొన్ని ఛాయచిత్రాలు ఎప్పటికీ మర్చిపోలేని జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని, అవి మరింత స్ఫూర్తిని కలిగిస్తాయని అన్నారు. ఒకే ఫోటోను ఒక్కొక్కరు ఒక విధంగా అర్థం చేసుకుంటారని, ఒక్క ఛాయ చిత్రం ద్వారా ప్రజల్లోనూ, ప్రభుత్వ యంత్రాంగంలోనూ కదలిక తీసుకురాగల సందర్భంలో ఎన్నో ఉన్నాయి అని కలెక్టర్ పేర్కొన్నారు. నేటి కాలంలో వార్తాపత్రికల్లో ఫోటోకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని, ఒక వార్తను చదివే ముందు చాలామంది ముందుగా ఫోటోలు చూసి ఆ వార్త ప్రాధాన్యతను అంచనా వేస్తున్నారని అన్నారు. అనేక భావాలు,



విషయాలను ఒక చాయ చిత్రం ద్వారా తెలియవచ్చని తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందులోకి అందుబాటులోకి వచ్చిందని, ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన విధంగా ఫోటోలు తీసుకునే అవకాశం ఉందన్నారు. జిల్లా ఎస్పీ సంతోష్ పంకజ్ మాట్లాడుతూ, ఫోటో జర్నలిస్టులు ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ లోని ఫోటోలు చూస్తుంటే గతంలో జరిగిన అనేక సంఘటనలు కళ్ళ ముందు బ్లాక్ బ్యాక్ కనిపించాయని అన్నారు. వివిధ అంశాలకు సంబంధించిన ఫోటోలు ప్రదర్శనలో ఉన్నాయని, వెయ్యి పదాలు చెప్పలేని విషయాన్ని ఒక ఫోటో ఎంతో సులభంగా అర్థమయ్యేలా చెబుతుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను కొనసాగించాలని సూచించారు.

# జెకెపిన్నర్ లో సిఐటియు జెండా ఆవిష్కరణ చేస్తున్న సిఐటియు నాయకులు కే రాజయ్య.



**పటాన్చెరు ,జేకే తెన్నార్ లో ఎగిరిన సిఐటియు జెండా.**
**జెకె పెన్నార్ లో ఎగిరిన నా సిఐటి జెండా**
**సిఐటియు ఉంటేనే కార్మికులకు న్యాయం.**
**పోరాటాల త్యాగాల చరిత్ర సిఐటియుకే సాధ్యం,**
**యాజమాన్యాలకు లొంగని సంఘం సిఐటియు.**
**సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య ,**
**పి పాండురంగారెడ్డిలు.**

తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 22 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పారిశ్రామిక ప్రాంతంలోని జె కె పెన్నార్ పరిశ్రమ వద్ద సిఐటియు జెండాను యూనియన్ అధ్యక్షులు సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య, పి పాండురంగారెడ్డి లు మాట్లాడుతూ కార్మికుల కోసం నిరంతరం పోడుతున్న పోరాడుతున్నది, ధర్నాలు చేస్తున్న ఏకైక కార్మిక సంఘం సిఐటియు మాత్రమేనని అన్నారు. అలాగే యజమానులకు లొంగని కార్మిక సంఘం కూడా సిఐటియు మాత్రమేనని వాళ్లు అన్నారు. కార్మికులు ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అనేవారు అన్నారు. కేంద్రంలోని ప్రభుత్వం లేబర్ కోడులను తెస్తుందని, లేబర్ కోడ్ లా గురించి తెలిసిన సంఘం కూడా సిఐటియు అని వారు అన్నారు. జె కె పెన్నార్ లో చాలా సంవత్సరాల నుంచి కార్మికుల సమస్యలు పరిష్కారం కావడంలేదని, రాబోయే ఎన్నికల్లో సిఐటియు ని గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. సిఐటియు ఉన్నచోట మాత్రమే కార్మికుల సమస్యలన్నీ పరిష్కారం అవుతున్నాయని వారు అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించే వారిని ఎన్నుకోవాలని వాళ్లు విజ్ఞప్తి చేశారు. నిత్యం కార్మికుల కోసం ఆలోచించే నాయకులు, పోరాడి నాయకులు సిఐటియు వారే అని వాళ్ళు అన్నారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని వాళ్ళు విజ్ఞప్తి చేశారు.

ఈ సభలో శాండవిక్ నాయకులు, ప్రదీప్, తిరువీ



నాయకులు లఖాన్, అగర్వాల్, నాయకులు వెంకటేష్, వేగవాల్, రామకృష్ణ, సెవెన్ ఫార్మా నాయకులు, వెంకటేష్ వేగవాస్ నాయకులు రాజు జెకెపిన్నార్ నాయకులు సాంబయ్య రాజ్, కుమార్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెన్నాఆర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి ,బాబు రాథోడ్ నాయక్ ,ధర్మారావు, హర్ష వివిధ పరిశ్రమల నాయకులు సదాశివరెడ్డి శ్యామ్, సుధాకర్ ,విట్టల్, నారాయణ తదితరులు పాల్గొన్నారు

# గంగారంలో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం



**3,500 మందికి పైగా నిరుపేదలు, వృద్ధులు, కూలీలకు అన్నప్రసాదం**

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి ఆగష్టు 22:

సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంగారంలోని ఫౌండేషన్ కార్యాలయంలో శనివారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నిరుపేదలు, వృద్ధులు, కూలీలు తదితరులు కలిపి 3,500 మందికి పైగా అన్నప్రసాదాన్ని అందించారు. పేదల



ఆకలి తీర్చడమే లక్ష్యంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి వారం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో స్థానికులు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. “ఆకలితో ఎవరూ నిద్రపోకూడదనే ఉద్దేశంతో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. పేదలు, నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే మా ఫౌండేషన్



ప్రధాన లక్ష్యం. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతాం” అని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న హోప్ ఫౌండేషన్ సేవలను స్థానిక ప్రజలు అభినందించారు. సేవా కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, నిర్వాహకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి, ధైర్యం, క్రమశిక్షణకు ప్రతీక హనుమాన్: ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్





తెలుగు జ్యోతి న్యూస్ చింతల్: ఆగస్టు 22

చింతల్: భక్తి, ధైర్యం, క్రమశిక్షణ, సేవాభావానికి హనుమంతుడు ప్రతీక అని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. 128–చింతల్ డివిజన్ శ్రీ సాయినగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి, పోచమ్మ దేవాలయ 4వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. హనుమంతుని భక్తి, ధైర్యం, క్రమశిక్షణ, సేవాభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, దేవాలయ కమిటీ సభ్యులు కర్నెకంటి మల్లేష్, లక్ష్మణ్, చిరంజీవి, బాలాజీ, రమేష్, పృధ్వి, క్రిష్ణ, నరేష్, రాంగోపాల్, సీనియర్ నాయకులు లక్ష్మణ్‌రావు, హన్మంత్‌రావు, ఫాస్ట్‌ఫుడ్ రాజు, శ్రీశైలం, అల్లావుద్దీన్, కిషోర్ చారి, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ మదీనాగూడ డివిజన్ అధ్యక్షుడిగా కొల్లూరు కుమార్ కురుమ



**నియామక పత్రం అందజేసిన నియోజకవర్గ ఇన్‌చార్జి వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్**

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి ఆగష్టు 22:

తెలంగాణ రక్షణ సేన మదీనాగూడ డివిజన్ అధ్యక్షుడిగా కొల్లూరు కుమార్ కురుమ నియమితులయ్యారు. శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆయనకు నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు. మదీనాగూడ ప్రాంతానికి చెందిన కుమార్ కురుమ కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలను సమన్వయం చేస్తున్నారు. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆశయాలకు అనుగుణంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆయన పనిచేస్తున్నారని నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ.. కుమార్ కురుమ నియామకంతో మదీనాగూడ డివిజన్‌లో పార్టీ మరింత బలోపేతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన సూచించారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల పట్ల శాప్ అన్న జీవో నెంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్.

తెలుగు జ్యోతి దినపత్రిక 22 ఆగస్టు
సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.




సంగారెడ్డి, నారాయణఖేడ్, పటాన్చెరు, లో వివిధ రూపాల్లో పాలిటెక్నిక్ విద్యార్థుల పట్ల శాపంగా మారిన జీవో నెంబర్ 97 రద్దు చేయాలని డిప్లమా విద్య ప్రాధాన్యతను కాపాడాలని శక్తి స్కూల్ యూనివర్సిటీ విషయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్ బి టి ఈ టి, లోనే కొనసాగాలని నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ఈరోజు పిడిఎస్యు పటాన్చెరు పాలిటెక్నిక్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు 600 మంది విద్యార్థులతో ర్యాలీ అనంతరం ధర్నా పటాన్చెరు ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక



# గచ్చిబౌలిలో ఘోర ప్రమాదం

హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ భవనంలో ప్లంబింగ్ పనులు చేస్తున్న ఇద్దరు శిథిలాల కింద చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద సమాచారం అందుకున్న ఫైర్, డీఆర్ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.
శిథిలాల కింద నుంచి రెండు మృతదేహాలను వెలికి తీశారు. నాలా పక్కనే 50 గజాల స్థలంలో నిర్మాణం చేపట్టిన ఈ బిల్డింగ్ ఒక్కసారిగా కుప్పకూలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో మృతులను ఉమేశ్? కారె, మోపత్?గా పోలీసులు గుర్తించారు. మధ్యప్రదేశ్?కు చెందిన వీరు టైల్స్? పనులు చేస్తూ కొండాపూర్?లో నివాసం ఉంటున్నట్లుగా గుర్తించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతోపాటు సీఎంసీ, హైడ్రా కమిషనర్లు సృజన, రంగనాథ్ ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు ఆరా తీశారు. కూలిపోయిన భవన యజమానిపై పోలీసులు కేసు నమోదు చేశారు.



### కొద్ది రోజుల్లో ఈ భవనాలన్నీ కూల్చేస్తాం

ఘటనాస్థలాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 50 గజాల్లో ఏడంతస్తులు కట్టారని, దానిపైన పెంట్?హౌస్? కూడా వేస్తున్నారన్నారు. భవనం కూలి ఇద్దరు చనిపోయారని వివరించారు. అంజయ్యనగర్‌లో ఇలాంటి భవనాలు చాలా ఉన్నాయన్నారు. ఇక్కడి భవనాల్లో చాలావాటికి సెట్‌బ్యాక్‌లు లేవని రంగనాథ్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాలను కూల్చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇక్కడి భవనాలు హాస్టల్స్ కోసం వాడుతున్నారన్నారు. బిల్డర్ సాజిద్ కట్టే భవనాలన్నీ ఇలాగే ఉన్నాయని స్థానికులు చెప్తున్నారన్నారు. కొద్ది రోజుల్లో ఈ భవనాలన్నీ కూల్చేస్తామని తెలిపారు. ఈ భవనాలన్నీ ఖాళీ చేయాలని యజమానులకు సూచిస్తున్నామని చెప్పారు. నాలాను ఆక్రమించి భవనాలను ఇష్టానుసారంగా కట్టారని రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంజయ్యనగర్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.

### అక్రమ నిర్మాణాలన్నీ కూల్చేస్తామన్న హైడ్రా కమిషనర్? (జుం దీప్తుతీఫ్)

ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఎంసీ కమిషనర్ సృజన : భవనం కూలి ఆ శిథిలాలు పక్కనే ఉన్న మరో అపార్ట్?మెంట్?పై పడటంతో ఇద్దరు వృద్ధులు గాయపడ్డారు. అపార్ట్?మెంట్ గోడలు సైతం ధ్వంసమయ్యాయి. పక్కనే ఉన్న ఓ హాస్టల్? విద్యార్థులు భయంతో కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు. మరోవైపు ఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, సీఎంసీ కమిషనర్ సృజన పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంకా శిథిలాల కింద ఎవరైనా చిక్కుకొని ఉన్నారేమోనన్న అనుమానంతో ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ఒకవేళ సాయంత్రం సమయంలో ఈ ప్రమాదం జరిగి ఉంటే ప్రాణనష్టం అధికంగా ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎన్డీఆర్?ఎఫ్, ఫైర్?, పోలీసులు భవన శిథిలాలను తొలగిస్తున్నారు.
ప్రమాద ఘటనపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా దిగ్భ్రాంతి : గచ్చిబౌలిలో భవనం కూలి ఇద్దరు మృతిచెందిన ఘటనపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యచికిత్స అందించాలని సూచించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

### సీజ్ చేశాం, చర్యలు తీసుకొనే లోపే

4 నెలల ముందే భవన యజమానికి నోటీసులిచ్చామని సీఎంసీ కమిషనర్ సృజన వెల్లడించారు. భవనాన్ని సీజ్ కూడా చేశామన్నారు. భవన యజమాని ఈ మధ్యే పనులు మొదలుపెట్టినట్లు గుర్తించామని, చర్యలు తీసుకునే క్రమంలో భవనం కూలిపోయిందని కమిషనర్ సృజన వెల్లడించారు.
"మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో పెద్ద శబ్దం వినిపించింది. ఏమైందని భయటకు వచ్చి చూస్తే భవనం కూలినట్లుగా తెలిసింది. బిల్డింగ్?లోని నాలుగో ఫ్లోర్?లో ఉన్న ఓ వ్యక్తిపై భవన శిథిలాలు పడి గాయాలయ్యాయి. దీంతో ఆయనను ఆస్పత్రిలో చేర్పించాం. ఈ ప్రమాదం సాయంత్రం సమయంలో జరిగి ఉంటే పెద్ద ఎత్తున నష్టం జరిగి ఉండేది. కూలిన బిల్డింగ్ శ్లాబ్? ప్రమాదకర పరిస్థితిలో వేలాడుతోంది. ఆ శిథిలాలను వేగంగా తొలగించేలా అధికారులు చర్యలు చేపట్టాలి" – స్థానికుడు

### బిల్డర్ కోసం గాలింపు!

అనుమతి లేకుండా బిల్డింగ్? నిర్మించారని, నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సరైన ప్రమాణాలు లేకుండా తక్కువ వ్యవధిలోనే నిర్మించడం వల్లనే పేకమేడలా కూలిపోయిందని స్థానికులు పేర్కొంటున్నారు. మరోవైపు, ఈ భవనం నిర్మాణం చేస్తున్న బిల్డర్ సాజిద్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడని తెలిసింది. పోలీసులు అతడికోసం గాలిస్తున్నట్లు సమచారం.

# కాంగ్రెస్‌లో పాత రోజులు

-మొదటిపేజీ తరువాయి


మాకు టికెట్ నిరాకరించడానికి అసలు రేవంత్ రెడ్డి ఎవరు? టికెట్ల కేటాయింపు అధిష్టానం పరిధిలోని అంశం అని వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో పరకాల నుంచి తాను స్వతంత్రంగానైనా పోటీ చేసి గెలిచి తీరుతానని సవాల్ విసిరారు. ఆనాడు రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు కావాలని మొదట కోరింది కొండా దంపతులేనని గుర్తుచేస్తూ, కొడంగల్‌లో ఓడిపోయిన విషయాన్ని సీఎం మరిచి పోవద్దంటూ అత్యంత ఘాటైన స్వరంతో విమర్శలు గుప్పించారు. ఈ పరిణామాలు కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి ఏ స్థాయికి చేరిందో స్పష్టంచేస్తున్నాయి. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, చిన్నారెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి వంటి కీలక నేతలు ఇదివరకే వేర్వేరు సందర్భాల్లో తమ అసంతృప్తిని వెళ్లగక్కగా, ఇప్పుడు కొండా సురేఖ కుటుంబం నేరుగా సీఎంపైనే విమర్శల బాణాలు విసరడం శాసనసభా పక్షంలో సంచలనంగా మారింది. పార్టీలోని పాత కాంగ్రెస్ నేతలు, బీసీ నాయకులను పక్కనబెట్టి, వలస నేతలకే ప్రాధాన్యత ఇస్తున్నారనే భావన ఈ వరుస తిరుగుబాట్లకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. మరోవైపు పీసీసీ క్రమశిక్షణా కమిటీ , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిస్సహాయంగా మారిపోయారు. బహిరంగంగా పార్టీ సిద్ధాంతాలను, ముఖ్యమంత్రి నిర్ణయాలను ప్రశ్నిస్తున్న నేతలపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేకపోవడం పార్టీలో క్రమశిక్షణా రాహిత్యాన్ని ప్రతిబింబిస్తోంది. రాబోయే రోజుల్లో క్రమశిక్షణ తప్పితే చర్యలు ఉంటాయని ఎంపీ మల్లు రవి వంటి నేతలు ప్రకటనలు ఇస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అసమ్మతి నేతలను అదుపు చేయడంలో గాంధీ భవన్ నాయకత్వం పూర్తిగా వెనుకబడి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనాపరమైన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెడుతున్నప్పటికీ, సొంత కేబినెట్ సహచరుల కుటుంబాల నుంచే వస్తున్న ఈ రకమైన తీవ్రమైన విమర్శలు ప్రభుత్వ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నాయి. అంతర్గత ప్రజాస్వామ్యం పేరిట సాగుతున్న ఈ ఘర్షణ వాతావరణం, ప్రతిపక్షాలైన బిఆర్ఎస్, బిజెపిలకు రాజకీయ ఆయుధంగా మారుతోంది. అధిష్టానం తక్షణమే జోక్యం చేసుకుని పార్టీలోని అంతర్గత పోరుకు చెక్ పెట్టకపోతే, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ స్థిరత్వానికి మరియు క్రెడిబిలిటీకి పెద్ద సవాలుగా మారే ప్రమాదం ఉంది.

### రేవంత్ ఫెయిలవ్వుతున్నారా

తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇప్పుడు పరిపాలన కంటే పార్టీలోని అంతర్గత కుమ్ములాటలే పెను సవాలుగా మారుతున్నాయి. అధికారం చేపట్టిన తొలినాళ్లలో దూకుడు ప్రదర్శించిన నాయకత్వం.. సొంత పార్టీలోని సీనియర్లు, వలస నేతల అసంతృప్తిని దారికి తేవడంలో మాత్రం తడబడుతోందనే వాదన రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. అధిష్టానాన్ని నేరుగా టార్గెట్ చేయకుండా, కేవలం సీఎం రేవంత్‌ను మాత్రమే కేంద్రబిందువుగా చేసుకుని నేతలు సాగిస్తున్న స్వరం రోజురోజుకూ శృతిమించుతోంది. ఎన్నికల సమయంలో తన అనుకూల వర్గానికి టికెట్లు ఇప్పించుకుని, వారిని గెలిపించుకున్నారనే ఆరోపణలు మొదటి నుంచీ రేవంత్‌పై ఉన్నాయి. ఆ సమయంలో అధికారమే లక్ష్యంగా అంతా సర్దుకుపోయినా, ప్రభుత్వం ఏర్పడ్డాక సీనియర్లను విస్మరిస్తున్నారనే భావన పాత కాంగ్రెస్ నేతల్లో అసహనాన్ని పెంచింది. కేబినెట్ విస్తరణలో చోటు దక్కకపోవడం, నామినేటెడ్ పదవుల జాప్యం, పార్టీలో ప్రాధాన్యం తగ్గడం వంటి అంశాలు అంతర్గత అసంతృప్తిని రాజేస్తున్నాయి. కేబినెట్ పదవి ఆశించి భంగపడ్డ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మొదటి ఏడాది నుంచే సీఎంను లక్ష్యంగా చేసుకుని గళమెత్తుతున్నారు. సీఎం మార్పు ప్రస్తావన తెస్తూ, ప్రత్యామ్నాయ పార్టీల వైపు చూస్తున్నామనే సంకేతాలు ఇవ్వడం ప్రభుత్వ స్థిరత్వంపై చర్చకు దారితీస్తోంది. బీఆర్ఎస్ నుంచి వచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి వంటి సీనియర్లు నిధుల కొరత, నిర్లక్ష్యంపై బహిరంగంగానే పెదవి విరుస్తున్నారు. దానం నాగేందర్ లాంటి నేతలు గత పాలనను ప్రస్తావిస్తూ ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. సీనియర్ నేత చిన్నారెడ్డి టికెట్ల కేటాయింపు వ్యవహారాలపై విమర్శలు గుప్పించగా, పార్టీ వీడిన జీవన్ రెడ్డి తరచూ సీఎం శైలిపై విమర్శనాస్త్రాలు సంధిస్తూనే ఉన్నారు. విజయశాంతి ప్రభుత్వ విధానాలపై పెదవి విప్పగా, తాజాగా మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత ఏకంగా పరకాల టికెట్ కేటాయింపు, కుటుంబానికి ఎమ్మెల్సీ నిరాకరణ వంటి అంశాలపై సీఎం కుటుంబ సభ్యులను సైతం టార్గెట్ చేస్తూ స్వతంత్ర పోరుకు సిద్ధమవడం ప్రకంపనలు సృష్టిస్తోంది. అసమ్మతి స్వరాలు పెల్లుబుకుతున్నప్పుడు వాటిని బుజ్జగించడం లేదా సమన్వయ కమిటీల ద్వారా పరిష్కరించడంలో అధిష్టానం, సీఎం స్థాయి సంప్రదింపులు కొరవడుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఒకవైపు ప్రతిపక్షమైన బీఆర్ఎస్, బీజేపీలను రాజకీయంగా ఎదుర్కొంటున్న రేవంత్‌కు.. సొంత పార్టీ నేతల అసంతృప్తి వ్యాఖ్యలే ప్రతిపక్షాలకు ప్రధాన ఆయుధాలుగా మారుతున్నాయి. కేటీఆర్, హరీశ్ రావు వంటి విపక్ష నాయకులు కాంగ్రెస్ అసమ్మతి నేతల వ్యాఖ్యలనే కోట్ చేస్తూ ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్నారు. ముఖ్యమంత్రిగా పరిపాలనపై పట్టు సాధిస్తున్నప్పటికీ, సొంత గూటిలోని అసమ్మతిని ఒకే తాటిపైకి తీసుకురావడంలో రేవంత్ రెడ్డి రాజకీయ వ్యూహం ఆశించిన స్థాయిలో ప్రభావం చూపడం లేదన్నది స్పష్టమవుతోంది. తక్షణమే సమన్వయ యంత్రాంగాన్ని బలోపేతం చేసి, అంతర్గత కుమ్ములాటలకు తెరదించకపోతే.. ఈ అంతర్గత అసంతృప్తే ప్రభుత్వ ఉనికికి రాజకీయంగా గొడ్డలిపెట్టుగా మారే ప్రమాదం ఉంది.

# రాయదుర్గంలోని భూములు రికార్డు ధర

**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలోని భూములు రికార్డు ధర పలికాయి. తాజాగా నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో ఎకరా భూమి రూ.264 కోట్ల భారీ ధర పలికింది. ఓూఔ రియాలిటీ సంస్థ అంత ధర పలికి భూములు దక్కించుకుంది. అధిక ధర పలికి మొత్తం 5.25 ఎకరాలను అదే సంస్థ వేలంలో సొంతం చేసుకుంది. దాదాపు 3 నెలల కిందట జరిగిన వేలంలో ఇదే సర్వే నెంబర్‌లో ఎకరా భూమి ఏకంగా రూ.237 కోట్లు పలికిన విషయం తెలిసిందే. తాజాగా ఈ రికార్డు బద్దలుకొట్టి హైదరాబాద్ రియల్ ఎస్టేట్ కొత్త పుంతలు తొక్కుతోంది. భూముల వేలానికి సుప్రీంకోర్టు లైన్ క్లియర్ చేయడంతో సర్వే నంబర్ 83/1లోని 5.25 ఎకరాలను ఆన్‌లైన్లో వేలం వేశారు. రంగారెడ్డి జిల్లాలోని రాయదుర్గం పాన్‌మక్తాలో 11 ఎకరాల టీజీఐఐసీ భూముల వేలం ప్రక్రియను నిలిపివేసుందుకు దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు శుక్రవారం నాడు నిరాకరించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ఇందులో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. గతంలో స్టే ఇచ్చిన కంచ గచ్చిబౌలి భూములకు, వేలం వేసే ప్రాంతానికి 5 కి.మీ దూరం ఉందని, రెండింటికీ సంబంధం లేదని తెలంగాణ ప్రభుత్వం తరఫున అభిషేక్ మను సింఘ్వీ స్పష్టం చేయడంతో జువ్వాడి ప్రణయ్ సింహారావు దాఖలు చేసిన పిటిషన్‌ను సీజేఐ ధర్మాసనం తిరస్కరించింది. ఇంకా ఈ విషయంపై ఏమైనా వివాదాలుంటే తెలంగాణ హైకోర్టులోనే తేల్చుకోవా లని పిటిషనర్లకు సుప్రీంకోర్టు సూచించింది. ఇప్పటికే ఈ వేలంపై మధ్యంతర స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జీలు కూడా ఇదివరకే నిరాకరించారు. ల్యాండ్ రిఫార్మ్స్ ట్రిబ్యునల్



(ఎల్ఆర్‌టీ)ను ఆశ్రయించినట్లు లేదా విచారణ పెండింగ్‌లో ఉన్నట్లు ఆధారాలు లేవని జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ పేర్కొనగా, ఎస్. రవీంద్రనాథ్ దాఖలు చేసిన మరొక పిటిషన్‌పై జస్టిస్ నగేష్ భీమపాక ప్రభుత్వం, హెచ్ఎండీఏలను కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను సెప్టెంబరు 19కి వాయిదా వేయడం తెలిసిందే. దీంతో ఎకరాకు రూ.175 కోట్ల కనీస ధరతో టీజీఐఐసీ చేపట్టిన ఆన్‌లైన్ వేలానికి మార్గం సుగమమైంది. అయితే టీజీఐఐసీ ఆన్‌లైన్లో భూముల వేలం నిర్వహించగా రికార్డు స్థాయిలో ఎకరా 264 కోట్లు పలికింది. దాదాపు మూడు నెలల కిందట నిర్వహించిన వేలంలో ఇక్కడి భూమి ఎకరా రూ. 237 కోట్లు పలికిన విషయం తెలిసిందే.

## కేంబ్రిడ్జ్‌తో తెలంగాణ కొత్త బంధం

-మొదటిపేజీ తరువాయి

చెప్పడాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుపట్టారు.

### ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు లివర్ ఫుల్ ఆసక్తి

లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు లండన్‌లోని లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగం ఆసక్తి చూపింది. భాగస్వామ్య ఒప్పందం చేసుకునేందుకు లివర్‌పూల్ ప్రతినిధి బృందం అక్టోబర్‌లో హైదరాబాద్ రానుంది. లండన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇవాళ లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగానికి చెందిన సుసాన్ ఫిన్నెగాన్, నూలా గల్లాఘర్, లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు.

### తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రండి

లండన్‌లోని ప్రఖ్యాత ఇంపీరియల్ కాలేజీని సీఎం సలహాదారు రామకృష్ణారావు సందర్శించారు. ఇంపీరియల్ కాలేజీ చీఫ్ ఆఫ్ స్టాఫ్, అమాండా వోల్తుయిజెన్, దక్షిణాసియా సీనియర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ మేనేజర్ రొసాన్నా గిల్లెస్పీతో రామకృష్ణారావు సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో షార్ట్ టర్మ్ కోర్సులు, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తామని అమాండా తెలిపారు. పరిశోధన రంగంలో భాగస్వామ్యం విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలపై కూడా తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి చూపారు. డిసెంబరులో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?కు రావాలని ఇంపీరియల్ కాలేజీ ప్రతినిధులను రామకృష్ణారావు ఆహ్వానించారు.

### కేంద్రం ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటోంది

సీఎం రేవంత్ రెడ్డి లండన్ పర్యటన రేపటితో పూర్తవ్వనుంది. ఆయన అమెరికా పర్యటనకు కేంద్రం నో చెప్పడంతో లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుపట్టారు. పెట్టుబడుల కోసం వెళ్లే పర్యాటనలను అడ్డుకోవడం ముమ్మాటికీ అన్యాయమేనని ఆయన అభిప్రాయపడ్డారు. బీజేపీ పెద్దలు తమకు కావాల్సిన వారికి అనుమతి ఇస్తారని, తెలంగాణ సీఎంకు మాత్రం విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు.
అమెరికాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, పెట్టుబడులు వస్తే తెలంగాణతో పాటు దేశానికి కూడా లాభమేనన్నారు. కేంద్రం ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి పర్యటనలను అడ్డుకుంటోందని ఖర్గే ఆరోపించారు. ముఖ్యమంత్రులు వెళ్లి పెట్టుబడులు తెస్తారనే భయం వారిలో ఉందన్నారు. అన్నీ తమ ద్వారా జరగాలనేది కేంద్రం సంకుచిత ఆలోచన అని ఖర్గే విమర్శించారు.

## మెట్రో రెండో దశలో సరికొత్త హంగులు

-మొదటిపేజీ తరువాయి

టూ శంషాబాద్ మార్గంలో విమానాశ్రయం సమీపంలో 1.6 కి.మీ భూగర్భ మెట్రో విభాగాన్ని ప్రతిపాదించారు. మదీనాగూడ, చందానగర్ మధ్య 1.2 కి.మీ పొడవైన డబుల్ డెక్?లో ఫ్లైఓవర్, రెండో ఎలివేటెడ్ మెట్రో వెళ్లేలా డిజైన్ చేశారు. శంషాబాద్ విమానాశ్రయానికి సంబంధించి కార్గో విమానాశ్రయ స్టేషన్లతో పాటు విమానాశ్రయ ప్రాంగణంలోనే మెట్రో డిపో ఏర్పాటు ప్రతిపాదనలు ఉన్నాయి. దీనికి ఆమోదం తెలపాలని మెట్రో అధికారులు పౌర విమానయాన శాఖను కోరారు. బేగంపేట విమానాశ్రయ రన్‌వే చుట్టూ ఉన్న 'ఫన్నెల్ జోన్?'లో ఎత్తుకు సంబంధించిన పరిమితులు ఉన్నాయి. అందువల్ల శామీర్?పేట, మేడ్చల్ మెట్రో కారిడార్లను తక్కువ ఎత్తులో నిర్మించేలా ప్రణాళిక చేశారు. ఈ మార్గాలకు అనుమతి కావాలని కోరారు.

### రైల్వే క్రాసింగ్‌లు

మెట్రో మార్గం ఫలక్‌నుమా, ఆరాంఘర్, శంషాబాద్, గుండ్లపోచంపల్లి, లోతుకుంట, అల్వాల్ వద్ద రైల్వే ట్రాక్‌లను దాటాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి దక్షిణ మధ్య రైల్వే నుంచి ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం లభించింది. అయితే సుచిత్ర ప్రాంతానికి సంబంధించిన అనుమతి ఇంకా పెండింగ్‌లో ఉంది.

### జాతీయ రహదారి మార్గాలు

చీఎ–65 (మదీనాగూడ నుంచి పటాన్‌చెరు వరకు, చింతలకుంట నుంచి హయత్ నగర్ వరకు) చీఎ–44 (ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు, బోయిన్‌పల్లి నుంచి మేడ్చల్ వరకు) వెంబడి మెట్రో పిల్లర్ల నిర్మాణానికి సంబంధిత అధికారులు 'రైట్ ఆఫ్ వే' అనుమతులను మంజూరు చేయాల్సి ఉంది.
కేంద్రం వాటా : రూ.6,666 కోట్లు (17%)
రాష్ట్రం వాటా : రూ.11,933 కోట్లు (31%)
రుణాలు : రూ.19,996 కోట్లు (52%)
**వివిధ కార్పొరేషన్ల పరిధిలో విస్తరణ :** ప్రతిపాదిత రెండో దశ మార్గం జీహెచ్?ఎంసీ పరిధిలో 36.5 కి.మీ, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 24.9 కి.మీ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 41.3 కి.మీ మేర విస్తరించి ఉంది. ఇంకా 'రైట్ ఆఫ్ వే' అనుమతులను వేగవంతం చేయాలని మెట్రో రైలు అధికారులు హెచ్?ఎండీఏ కంటోన్మెంట్ బోర్డును కోరారు.
ప్రతిపాదన వివరాలు : కారిడార్లు: 7 దూరం: 122.9 కి.మీ స్టేషన్లు: 86 ప్రాజెక్ట్ వ్యయం: రూ.38,595 కోట్లు ప్రయాణికులు: 12.42 లక్షలు

## కొండాకు పదవీ గండం...



**వరంగల్ :** కొండా సురేఖ మంత్రి పదవి తొలగింపుపై రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది. కొండా సురేఖ కుటుంబానికి వ్యతిరేకంగా అందరూ ఒక్కటయ్యారు. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కొండా సురేఖ కుటుంబ వ్యవహార శైలిపై పార్టీ హైకమాండ్ కూడా సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది. అయితే కొండా సురేఖ మీద చర్యలు తీసుకుంటే కట్టుబాటు తప్పిన మిగిలిన ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డిపై కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. లేకుంటే బీసీ కార్డుతో కొండా సురేఖ పార్టీని ఇరకాటంలోకి పెట్టే అవకాశముంది. అందుకే కొండా సురేఖ వ్యవహారాన్ని పరిశీలిస్తున్న నాయకత్వం ఏదో ఒక చర్య మాత్రం తీసుకోవాలని చూస్తుంది.. మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత పరకాల సభలో సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన విమర్శలు వివాదానికి దారితీశాయి. ఈ వ్యాఖ్యలపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా సంఘం సురేఖకు వివరణ కోరుతూ నోటీసులు జారీ చేసింది. కొండా సురేఖను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు బహిరంగంగానే డిమాండ్ చేస్తున్నారు ఆ వ్యాఖ్యలు తన కుమార్తె వ్యక్తిగతమని, తనకూ వాటికి సంబంధం లేదని కొండా సురేఖ స్పష్టం చేస్తూ క్రమశిక్షణా సంఘానికి లేఖ రాశారు. మంత్రి పదవి నుంచి తొలగిస్తారా లేదా అనే అంశంపై పార్టీ హైకమాండ్ మరియు సీఎం రేవంత్ రెడ్డి తీసుకునే నిర్ణయంపై స్పష్టత రావాల్సి ఉంది. దళిత ఎమ్మెల్యేను అవమానపర్చిన సమయంలోనూ, ఇతర సామాజికవర్గం నేతలను కించపర్చినప్పుడు ఒక్కటవ్వని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొండా సురేఖ విషయంలో ఒక్కటవ్వడంపై కొంత వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశముంది కానీ కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలంటే అందుకు కొంత పార్టీ సాహసం చేయాల్సి ఉంటుంది. మిగిలిన క్రమశిక్షణ తప్పిన రెడ్డి సామాజికవర్గం ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డితో పాటు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై చర్యలు తీసుకోకుండా కొండా సురేఖపై చర్యలు తీసుకుంటే అవి తప్పుడు సంకేతాలు వెళతాయి. తెలంగాణలో బలమైన బీసీ సామాజికవర్గంలో వ్యతిరేకత వస్తే అది రాజకీయంగా ఇబ్బందిగా మారుతుంది. అందుకే కొండా సురేఖ పై చర్యలు అంత సులువు కాదు. కాకుంటే ఇకపై ఎలాంటి దూకుడు గా వ్యవహరించకుండా కొంత కళ్లెం వేయవచ్చన్న అభిప్రాయం ఎక్కువ మందిలో ఉంది. కొండా సురేఖకు వ్యతిరేకంగా పదహారు మంది ఎమ్మెల్యేలు సీఎల్పీలో సమావేశమయ్యారు. కొందరు లోపాయికారీగా కొండాసురేఖకు మద్దతు తెలుపుతున్నట్లు తెలుస్తోంది. మరి కొండా వ్యవహారం ఏ మలుపు తిరుగుతుందన్నది చూడాలి.

# చందానగర్ పీఎస్‌లో లంచం తీసుకుంటూ ఎస్ఐ, కానిస్టేబుల్ అరెస్ట్

**రూ.75 వేల లంచంతో ఎస్ఐ పట్టివేత..**
**ముందుగానే రూ.30 వేలు వసూలు**
**కేసు దర్యాప్తులో అనుకూలంగా వ్యవహరించేందుకు లంచం డిమాండ్**
**టేబుల్ డ్రాలో రూ.75 వేలతో ఎస్ఐను పట్టుకున్న ఏసీబీ**
**కానిస్టేబుల్ ద్వారా రూ.10 వేలు యూపీఐలో స్వీకరణ**

**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, ఆగస్టు 22:**

చందానగర్ పోలీస్ స్టేషన్‌లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు చేపట్టిన ఆకస్మిక దాడి కలకలం రేపింది. కేసు దర్యాప్తు, చార్జిషీట్ విషయంలో ఫిర్యాదుదారుడికి అనుకూలంగా వ్యవహరిస్తామంటూ లంచం డిమాండ్ చేసిన ఆరోపణలపై ఎస్ఐ బండెల బాలరాజ్, కానిస్టేబుల్ రైటర్ బీ. రాఘవేంద్ర ఏసీబీకి చిక్కారు. ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం.. చందానగర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్ 696/2026 కేసులో ఫిర్యాదుదారుడికి అనుకూలంగా వ్యవహరించేందుకు ఇద్దరూ కలిసి రూ.75 వేల లంచం డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు అందడంతో



రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు శనివారం పథకం ప్రకారం దాడి నిర్వహించారు. ఈ క్రమంలో ఎస్ఐ బాలరాజ్ తన కార్యాలయంలోని టేబుల్ డ్రాలో రూ.75 వేల లంచం నగదును ఉంచుకున్న సమయంలో ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఇదే వ్యవహారంలో ఇప్పటికే రూ.20 వేల నగదును ఎస్ఐ స్వీకరించగా.. మరో రూ.10 వేల మొత్తాన్ని కానిస్టేబుల్ రాఘవేంద్ర యూపీఐ ద్వారా తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. లంచం




మొత్తాన్ని స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు ఇద్దరినీ అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. అనంతరం ప్రత్యేక న్యాయస్థానం ఎదుట హాజరుపరిచినట్లు తెలిపారు. కేసుపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌లోనే ఏసీబీ దాడి చేసి ఎస్ఐ, కానిస్టేబుల్‌ను పట్టుకోవడం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది.

# కొండాపూర్‌లో కుప్పకూలిన ఏడు అంతస్తుల భవనం







**అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**
**అంజయ్యనగర్‌లో నాలా పక్కనే నిర్మిస్తున్న భవనం ఒక్కసారిగా కుప్పకూలిన ఘటన**
**ఘటనలో ఇద్దరు మృతి.. పక్కనే ఉన్న నిర్మాణాలకు పాక్షికంగా నష్టం**
**అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి.. అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలి: గాంధీ**

**తెలుగుజ్యోతి కొండాపూర్, ఆగస్టు 22:**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్ కాలనీలో నాలాను ఆనుకుని తక్కువ స్థలంలో నిర్మిస్తున్న ఏడు అంతస్తుల భవనం ప్రమాదవశాత్తు ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. భవనం కూలిపోవడంతో పక్కనే ఉన్న కొన్ని నిర్మాణాలు కూడా పాక్షికంగా దెబ్బతిన్నాయి. సమాచారం అందుకున్న వెంటనే పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పరిశీలించారు. సీబీఎంసీ కమిషనర్ శ్రీమతి సృజన, హైడ్రా కమిషనర్ శ్రీ రంగనాథ్, జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, డీసీపీ రీతిరాజ్, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, సీసీపీ వెంకన్నతో పాటు ఎన్‌డీఆర్ఎఫ్, హైడ్రా, టౌన్ ప్లానింగ్, సీఎంవో విభాగాల అధికారులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

**ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ..**
భవనం ఆకస్మికంగా కూలిపోవడం అత్యంత దురదృష్టకరమైన, బాధాకరమైన ఘటన అని అన్నారు. నిర్లక్ష్యంగా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన యజమానులు, బిల్డర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్రమ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనుమతుల విషయంలో స్పష్టత ఉండాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. యజమానులు, బిల్డర్ల అత్యాశ కారణంగా అక్రమంగా నిర్మించిన భవనం కూలిపోవడం బాధాకరమని గాంధీ పేర్కొన్నారు. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా సహాయక చర్యలను మరింత వేగవంతం చేసి, బాధితులకు తక్షణ సహాయం అందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ, తెలంగాణకు రెయిన్ అలర్ట్



**హైదరాబాద్ :** ఏపీ, తెలంగాణలో భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ మేరకు వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాబోయే మూడ్రోజుల్లో వానలు కురవనున్నాయి. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించడంతో పాటు బలమైన గాలులు వీచే అవకాశముంది. ఎత్తుకు వెళ్ళే కొద్దీ నైరుతి దిశగా వంగి ఉంది. దీని ప్రభావంతో రాబోయే 24 గంటల్లో అదే ప్రాంతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతం, ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ ? దక్షిణ ఒడిశా తీరాల మీదుగా సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఉపరితల ఆవర్తనం, పైన పేర్కొన్న ఆవర్తనంతో విలీనమైంది. వీటి ఫలితంగా ఏపీలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలను వాతావరణశాఖ జారీ చేసింది. దీని ప్రకారం ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో రాబోయే మూడ్రోజుల పాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిచే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది. రాయలసీమలో ఈరోజు రేపు, ఎల్లుండి తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది. రుతుపవన ద్రోణి ఈరోజు సగటు సముద్ర మట్టం వద్ద అమృత్‌సర్, నజీబాబాద్, హర్దోయ్, ఈశాన్య మధ్యప్రదేశ్, దాని పరిసర ప్రాంతాలపై ఉన్న అల్పపీడన కేంద్రం, జంషెడ్‌పూర్, దీఘాల మీదుగా ప్రయాణించి, అక్కడినుండి ఆగ్నేయ దిశగా ఈశాన్య బంగాళాఖాతం వరకు వ్యాపించి ఉంది.

## ఎర్దనూర్ గ్రామంలోని క్రషర్ కంపెనీలను పరిశీలించిన సంగారెడ్డి ఆర్ డి ఓ ( పిసిబి ఈ ఈ), మైనింగ్ పీడీ లు.



**తెలుగు జ్యోతి దినపత్రిక 22 ఆగస్టు సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా ,కంది మండలం ఎర్రనుర్ గ్రామంలోని క్రషర్ కంపెనీలు, నిరుపేద భూములను మరియు కుంటలను ప్రభుత్వ నిబంధనలను అధికమించి నిర్వహిస్తున్న వివరాలను పరిశీలిస్తు, వివరాలను తెలుసుకుంటున్న సంగారెడ్డి ఆర్డీవో, పి సి బి ఈ ఈ, మైనింగ్ పిడి లు, విచ్చేసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్, మాట్లాడుతూ నిరుపేదల భూములను చట్టాలకు విరుద్ధంగా క్రషర్లకు తీసుకోవడం, మరియు నీటి కుంటాలను ధ్వంసం చేయడంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వాటిని వెంటనే రద్దు చేయాలని తెలుపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నీరుడి శ్రీనివాస్, గ్రామ ప్రజలు, గ్రామస్తులు బి శేఖర్, బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్దనూర్ గ్రామ పంచాయతీ లోని క్రషర్ కంపెనీలను పరిశీలించిన సంగారెడ్డి ఆర్ డి ఓ ( పిసిబి ఈ ఈ), మైనింగ్ పీడీ లు.



**తెలుగు జ్యోతి దినపత్రిక 22 ఆగస్టు సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా ,కంది మండలం ఎర్రనుర్ గ్రామంలోని క్రషర్ కంపెనీలు, నిరుపేద భూములను మరియు కుంటలను ప్రభుత్వ నిబంధనలను అధికమించి నిర్వహిస్తున్న వివరాలను పరిశీలిస్తు, వివరాలను తెలుసుకుంటున్న సంగారెడ్డి ఆర్డీవో, పి సి బి ఈ ఈ, మైనింగ్ పిడి లు, విచ్చేసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్, మాట్లాడుతూ నిరుపేదల భూములను చట్టాలకు విరుద్ధంగా క్రషర్లకు తీసుకోవడం, మరియు నీటి కుంటాలను ధ్వంసం చేయడంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వాటిని వెంటనే రద్దు చేయాలని తెలుపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నీరుడి శ్రీనివాస్, గ్రామ ప్రజలు, గ్రామస్తులు బి శేఖర్, బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో పరిశోధన, అత్యాధునిక సాంకేతికతలపై దృష్టి

**శ్రీహరికోట :** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇకపై లాంచ్ వెహికల్స్ తయారీ, సాధారణ శాటిలైట్ల తయారీ వంటి కార్యకలాపాల నుంచి ఇస్రో క్రమంగా తప్పుకోనుంది. ఈ బాధ్యతలను ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలకు అప్పగించనుంది. ఇస్రో పరిశోధన, అత్యాధునిక సాంకేతికత అభివృద్ధి, శాస్త్రీయ ప్రయోగాలు, ప్రత్యేక మిషన్లపై మరింత దృష్టి పెట్టనుంది. ఎకానమీ సమ్మిట్‌లో ఇన్‌స్పేస్ చైర్మన్ డాక్టర్ పవన్ గోయెంకా ఈ విషయాన్ని వెల్లడించారు. "ఇస్రో ఇకపై ఎలాంటి లాంచ్ వెహికల్స్‌ను తయారు చేయదు. వాటి తయారీని ప్రైవేట్ రంగం లేదా ప్రభుత్వ రంగ సంస్థలు చేపడతాయి" అని ఆయన తెలిపారు. ఈ మార్పు ఇప్పటికే ప్రారంభమైంది. చిన్న ఉపగ్రహాలను ప్రయోగించే స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వీ) సాంకేతికత, ఉత్పత్తి హక్కులను బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)కు బదిలీ చేశారు. తదుపరి దశలో భారత్ ప్రధాన రాకెట్లైన పీఎస్ఎల్‌వీ (పీఎస్ఎల్‌వీ), ఎల్‌వీఎం-3 (ఎల్‌వీఎం3) సాంకేతికత, తయారీ కూడా ప్రైవేట్ రంగానికి బదిలీ చేసే దిశగా చర్యలు సాగుతున్నాయి. అయితే ఈసారి ప్రభుత్వ రంగ సంస్థలకు బదులుగా ప్రైవేట్ పరిశ్రమలకే అవకాశం కల్పించనున్నట్లు గోయెంకా తెలిపారు. ఇకపై ఇస్రో ఒక తయారీ సంస్థగా కాకుండా ప్రధానంగా పరిశోధన, అభివృద్ధి సంస్థగా పనిచేయనుంది. కొత్త సాంకేతికతలు, శాస్త్రీయ మిషన్లు, ప్రత్యేక ఉపగ్రహాలు, అధునాతన అంతరిక్ష మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించనుంది. ఒక సాంకేతికత అభివృద్ధి చెంది వాణిజ్యపరంగా వినియోగించేందుకు సిద్ధమైన తర్వాత దానిని ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేస్తామని గోయెంకా చెప్పారు. ఇప్పటివరకు ఇస్రోకు చెందిన 120 సాంకేతికతలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం నిర్మిస్తున్న కొత్త లాంచ్ సెంటర్ నిర్వహణ బాధ్యతలను కూడా ప్రైవేట్ రంగానికి అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించిన ఆపరేటర్‌ను వచ్చే నాలుగు లేదా ఐదు నెలల్లో ఖరారు చేసే అవకాశం ఉందని గోయెంకా తెలిపారు. భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను ప్రస్తుతం ఉన్న సుమారు 8 బిలియన్ డాలర్ల నుంచి 2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే ప్రభుత్వ డిమాండ్, అంతరిక్ష సాంకేతికతను ఇతర రంగాల్లో విస్తృతంగా వినియోగించడం, అంతర్జాతీయ మార్కెట్లలో భారత సంస్థల విస్తరణ కీలకమని గోయెంకా చెప్పారు. ప్రభుత్వం ప్రధాన కస్టమర్‌గా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. రక్షణ శాఖ ఇప్పటికే ప్రైవేట్ సంస్థలకు 31 ఉపగ్రహాల తయారీకి ఆర్డర్ ఇచ్చిందని, ఇదే విస్తృత కార్యక్రమంలో భాగంగా మరో 21 ఉపగ్రహాలను ఇస్రో తయారు చేయనుందని తెలిపారు.

## మేడిగడ్డ బ్యారేజ్ 7వ బ్లాక్‌లో కాంక్రీట్ నాణ్యత డొల్ల.. తేల్చేసిన సీడబ్ల్యూపీఆర్ఎస్ నివేదిక

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ నాణ్యతపై మరో విస్మయకర అంశం వెలుగులోకి వచ్చింది. రెండేళ్ల క్రితం కుంగిపోయిన బ్యారేజీలోని 7వ బ్లాక్‌లో కాంక్రీట్ నాణ్యత అత్యంత పేలవంగా ఉన్నట్లు పుణేకు చెందిన సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్) తన నివేదికలో స్పష్టం చేసింది. బ్యారేజీ పునరుద్ధరణ పనుల అంచనాలో భాగంగా నిర్వహించిన వివిధ పరీక్షల్లో ఈ చేదు నిజం వెల్లడైంది.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223